సీఎం సహాయ నిధికి రూ.2.47 లక్షల విరాళం

విశాలాంధ్ర - విజయనగరం : రాష్ట్రంలో వరద బాధితులను ఆదుకొనేందుకు ముఖ్య మంత్రి సహాయ నిధికి రూ.2,47,435 విరాళాన్ని ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అందించారు. దీనికి సంబంధించిన చెక్కును రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు శనివారం ఆయన ఛాంబర్లో అందజేశారు. ఈ మొత్తంలో అద్దేపల్లి విజయలక్ష్మి రూ.10,000, హెల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ రూ.1,00,000, విజయనగరం పట్టణంలోని 1వ

వార్డు అయ్యప్పనగర్ చిన్నారులు రూ.5,312, 5వ వార్డులోని మహిళా కార్యకర్తలు రూ.32,000, నేతాజీ ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ రూ.1,00,123 సమకూర్చినట్లు ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.నాగభూషణం

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభల కరపత్రం విడుదల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ నాగభూషణ్ పిలుపునిచ్చారు వీటికి సంబంధించిన కరపత్రాలను శనివారం స్థానిక అమర్ భవన్ నందు విడుదల చేశారు ఈ సందర్భంగా ఎన్.నాగభూషణం మాట్లాడుతూ విద్యలనగరంగా పేరుగాంచిన విజయనగరంలో స్వతంత్ర సంగ్రామం లో ఉజ్వల చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు నవంబర్ 27 నుంచి 30 వరకు జరుపుకోవడం విశేషం అన్నారు. విద్య అనేది మనిషి యొక్క జ్ఞానాన్ని పెంపొందించి సమాజంలో అసమానతలకు, అన్యాయాలను, దోపిడీలను, ఎదిరించడంతోపాటు సామాజిక రుగ్మతలపై పోరాడడం ద్వారా ఒక నూతన సమాజాన్ని ఆవిష్కరించేందుకు కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ ప్రజాస్వామిక దేశంలో అందరికీ విద్యా ,వైద్యం,ఉపాధి అవకాశాలు కల్పించాలని పోరాటం చేస్తుందని విజయనగరం జిల్లాలో మహాకవి గురజాడ, శ్రీశ్రీ,, నారాయణ బాబు, చాసో, వంటి సాహిత్య వేత్తలు కు నిలయ మైనటువంటి విజయనగరంలో మహాసభలు నిర్వహించడం ద్వారా వారి స్ఫూర్తితో ముందుకు పోవాలని సూచించారు. నవంబర్ 27న జరిగే బహిరంగ సభ విద్యార్థులు ప్రదర్శన భారీ ఎత్తున జరుగుతుందని ఈ బహిరంగ సభకు

ఏఐఎస్ఎఫ్ ఆల్ ఇండియా నాయకత్వం పాల్గొంటుందని విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుల ఎస్. సునీల్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటం చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని దేశ చరిత్రలోనే అశేష త్యాగాలతో పోరాటంలో పాల్గొన్న విద్యార్థి సంఘం అని నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని , ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో సమస్యలు పరిష్కారం చేయాలని అనేక పోరాటాల్లో ఏఐఎస్ఎఫ్ ముందు ఉంది అని ఈ తరుణంలో విజయనగరంలో జరుగుతున్న 49వ రాష్ట్ర మహాసభలు అనేక తీర్మానాలకు, నూతన నాయకత్వానికి ఉత్తేజం నింపే వేదిక కాబోతుందని మహాసభ జయప్రదంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పి. గౌరీ శంకర్ , పట్టణ నాయకులు రాము, భార్గవ్, కిరణ్, భరత్, శంకర్, సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ సీఎం సహాయనిధికి 14వ వార్డు పెద్దలు రూ.లక్ష 45 వేల విరాళం

విశాలాంధ్ర - బొబ్బిలి : పట్టణం14వ వార్డు (అప్పయ్యపేట, ఫూల్ బాగ్) పెద్దలు మరియు ప్రజలు తమవంతుగా ఒక లక్ష నలభై ఐదు వేల రూపాయలను విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన)కి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బొంగు గౌరీ సంతోష్ కుమార్, పదాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బేబీనాయన పిలుపుతో ఏపీ సీఎం సహాయ నిధికి చేరుతున్న విరాళాలు

విశాలాంధ్ర - బొబ్బిలి : స్థానిక కొప్పలవెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లచ్చుపతుల జగన్నాథం జనరల్ సెక్రటరీ కోరెడ్ల చినప్పల స్వామి, ట్రెజరర్ మూడడ్ల లక్ష్మయ్య శనివారం లక్ష రూపాయల నగదు ను విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి సహాయనిధి కొరకు ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన)కు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. వరద బాధితులకు విరాళాల అందించి అండగా నిలిచిన వారికి ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కేకే.రంగారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విరాళాల అందించిన కార్యక్రమంలో బొంగు గౌరీ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పదోన్నతులు తక్షణమే నిర్వహించాలి

తెలుగు మాధ్యమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలి : ఏపీటీఎఫ్

విశాలాంధ్ర - బొబ్బిలి : ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనకుగాను అర్హులైన ఉపాధ్యాయులకు తక్షణమే పదోన్నతులు నిర్వహించాలని ఏపిటిఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జెసి రాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎన్‌జిఓ హోమ్‌లో ఫెడరేషన్ జోనల్ సమావేశాన్ని బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జెసి రాజు మాట్లాడుతూ పాఠశాలలో సబ్జెక్ట్ ఉపాధ్యాయులు కొరత తీర్చటానికి పదోన్నతులు నిర్వహించటమే సరైన పద్ధతిని అలా చేయకుండా పనిసర్దుబాటుతో తాత్కాలికంగా నియమించడం సమంజసం కాదన్నారు. పదోన్నతులు నిర్వహించకుండా అర్హత కలిగిన ఎస్‌జిటి ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్ట్ బోధకులుగా నియమించడం ఎంతవరకు సమంజసం అని ఆయన విద్యాశాఖను ప్రశ్నించారు. పాఠశాల విద్య సమస్యలకు ప్రభుత్వ విధానాలే కారణం అని అన్నారు. రకరకాల యాప్స్, వివిధ రకాల కార్యక్రమాలు, నిరంతరం కొత్త కొత్త ఆదేశాలతో పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తీవ్ర పని వత్తిడికి గురవుతు ప్రాణాలు కోల్పోయారని ప్రభుత్వం పని భారాన్ని తగ్గించి బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు జోగినాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు ఏకీకృత సేవా నిబంధనల అమలుపై ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. పిఎఫ్, ఏపిజిఎల్ఐ రుణాలు, పార్ట్ పేమెంట్లు చెల్లించాలన్నారు. 117, 128వ జిఓలను రద్దు చేయాలన్నారు. ఓపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు సమావేశంలో వివిధమండలాల నాయకులు జి.లక్ష్మణ రావు, కె.శ్రీను, జివిఎస్.మూర్తి, పరిసి నాయుడు, కె సింహచలం, బండి రమేష్, ఎస్ ఎల్లయ్య బి.దర్శనం, రమేష్ సింహాచలం, కార్యకర్తలుపాల్గొన్నారు.

గణనాధునికి ప్రత్యేక కుంకుమ పూజలు

విశాలాంధ్ర - చీపురుపల్లి : శ్రీశ్రీశ్రీ విఘ్నేశ్వర నవరాత్రి మహోత్సవాల సందర్భంగా వినాయ కుడికి మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు గవిడి నాగరాజు ఆధ్వర్యంలో చీపురుపల్లి లావేరు రోడ్డు నందు ఏర్పాటుచేసిన భారీ విగ్నేశ్వరుని మండపం వద్ద శనివారం అధిక సంఖ్యలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు... మంగళ వాయిద్యాలు నడుమ వేద పండితుల మంత్రోత్సా హరణలతో అత్యంత వైభవోపేతంగా కుంకుమ పూజలు నిర్వహించారు.. కుంకుమ పూజలు అనంతరం భక్తులు విగ్నేశ్వరుని ప్రసాదము గైకొని గణేష్ ని ఆశీస్సులు పొందారు... లావేరు రోడ్డు నందు గల విఘ్నేశ్వరుని మండపం వద్ద కుంకుమ పూజలు నిర్వహించేందుకు చీపురుపల్లి పట్టణమునకు చెందిన మహిళలు అత్యధిక సంఖ్యలో పో టీ పడ్డారు.. ఈ కార్యక్రమంలో చీపురులు పట్టణానికి చెందిన పలు విధుల నుంచి మహిళలు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట న్యాయస్థాన ప్రాంగణంలో మండల న్యాయ సేవ కమిటీ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి కుమారి సబ్బవరపు వాణి అధ్యక్షతన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగింది. జాతీయ లోక్ అదాలత్ ద్వారా మొత్తం 375 కేసులను రాజీ పరిష్కారం చేయడం జరిగింది. వీటిలో సివిల్ కేసులు 16 చెక్ బౌన్స్ కేసులు 13 మనోవర్తి కేసులు రెండు మరియు క్రిమినల్ కేసులు 344 లను రాజీ పరిష్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జి సూర్య దేముడు కార్యదర్శి బి.సత్యనారాయణ సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు హాజరవడం జరిగింది. లోక్ అదాలత్ ఇతర సభ్యులుగా బి.సత్యనారాయణ మరియు జి చిట్టిబాబు వ్యవహరించరి. న్యాయవాదుల సంఘం శృంగవరపుకోట తరఫున జాతీయ లోక్యదాల జరుగుతున్న మధ్యాహ్న సమయంలో కక్షిదారులకు భోజన సౌకర్యమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి భవిష్యత్తులో మరింత సహకారాన్ని న్యాయవాదులు ఇదే విధంగా అందిస్తూ మరిన్ని కేసులు రాజీ పరిష్కారం చేయడం ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం చేసే విధానంలో భాగస్వాములు కావాలని కోరారు.

యూటీఎఫ్ వజ్రోత్సవాలు సందర్భంగా ఆటల పోటీలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : యుటిఎఫ్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్వర్ణోత్సవాలలో భాగంగా శృంగవరపుకోట నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల్లో ఉపాధ్యాయులకు ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మవరంలో క్రీడలు మరియు సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏవి ఆర్కె ఈశ్వరరావు ప్రారంభిస్తూ ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాడడమే కాకుండా ఉపాధ్యాయులు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేటట్లు చేయడం కూడా యూటీఎఫ్ ఉద్యమంలో భాగమేనని తెలియజేశారు. ఇందులో భాగంగా ఈరోజు షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, చెస్, క్యారమ్స్ మొదలగు ఆటల పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మరియు కోచ్ అయినటువంటి శ్రీ పొట్నూరి శ్రీరాములు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తవలస ఎల్ కోట, వేపాడ, జామి, ఎస్.కోట మండలాల నుండి సుమారు 73 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

డీజేల కోసం అవగాహన కల్పించిన ఎస్ఐ సాగర్‌బాబు

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో శనివారం సాయంత్రం ఎమ్మార్ అగ్రహారంలో ఎస్సై జి. సాగర్ బాబు వినాయక నిమజ్జనం చేయుటకు అధిక సౌండ్లతో ఏర్పాటుచేసిన డీజే యజమానికి, నిర్వాహకులకు, గ్రామస్తులకు డీజే వలన మనుషులకు ఎంత నష్టము జరుగుతుందో ఆయన తెలిపారు. చదువుకున్న విద్యార్థులకు చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తు పొందాలని ఆయన తెలిపారు.

వల్లంపూడి ఎస్ఐగా దేవి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - వేపాడ : వేపాడ మండలానికి సంబంధించి వల్లంపూడి పోలీస్ స్టేషన్ ఏస్ఐగా బి.దేవి శనివారం బాధ్యతలు స్వీక రించారు. ఈమే ఆంధ్ర పోలీస్ స్టేషన్ ఏస్ఐగా పని చేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు.ఇక్కడ ఏస్ఐగా పనిచేసిన కే.రాజేష్ ని బదిలీ చేసిన జిల్లా పోలీస్ అధికారులు ఈయనకు పోస్టింగ్ ఇంకా ఏక్కడా ఇవ్వలేదు. కాగా ఎస్.ఐ బి.దేవి గతంలో ఇదే వల్లంపూడి పోలీస్ స్టేషన్లో పని చేసిన అనుభవం కూడా ఉంది. నాడు అధికార పార్టీ నాయకులకు వస్తాతు వలుకుతూ విదులు నిర్వహించే వారని విమర్శలు ఉండేవి. మరల ఇదే పోలీస్ స్టేషన్కు ఎస్సైగా బదిలీపై రావడం అధికార పార్టీ నాయకుల ప్రోత్సా హంతోనే జరిగిందని పలువురు అంటున్నారు. ఏది ఏమైనా ఎస్సైగా తన బాధ్యతల నిర్వహణలో ఎటువంటి ప్రభలోభాలకు తావు లేకుండా విదులు నిర్వహించాలని మండల వాసులు కోరుతున్నారు.

అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర - గరివిడి : స్థానిక గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో వన మహోత్సవము-2024 కార్యక్రమంలో భాగంగా శనివారం మధ్యాహ్నం ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కాలేజీ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని పెంచడం, సంరక్షించడం సామాజిక బాధ్యత అని తెలిపారు. చెట్లను కొట్టేయడం వల్ల వాతావరణంలో సమతుల్యత లోపించి, సకాలంలో వర్షాలు పడడం లేదని, ఎండలు ఎక్కువగా కాస్తున్నాయని, ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని కోరారు. అలాగే ప్రతీ విద్యార్థి మీ ఇంటి కూడా ఆవరణంలో మొక్కలును నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. కాలేజీలో వృక్ష సంపదతో ఆహ్లాదకర వాతావరణ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు చేత వృక్షో రక్షితి రక్షిత: అని ప్రతిజ్ఞ చేయించి, పచ్చదనం మన ప్రగతికి సంకేతం అని సూచించారు. ఈ వన మహోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు చేత మొత్తం 100 మొక్కలును నాటించారు. ఈ వన మహోత్సవం ద్వారా సంవత్సరం పొడుగునా విద్యార్థుల చేత మొక్కలు నాటించే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, ఏ.ఓ జి.అనిల్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్తలు ఎస్.సత్యం, ఆర్.శివ, వివిధ విభాగాధిపతులు, వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు

విశాలాంధ్ర - చీపురుపల్లి : శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం నాడు పట్టణంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలకు అఖిలపక్ష నాయకులు హాజరై భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ప్రత్యేకించి స్థానిక రామాంజనేయ కాలనీలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ముల్లు రమణ, వైఎస్ఆర్సిపి నాయకులు ఇప్పిలి అనంతం, వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసిన గిరి శ్రీనివాసరావు తదితరులు హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా ఉత్స వాలులో భాగంగా చీపురుపల్లి పట్టణం ఆకులపేట, సెగిడివీధి, విజయాకోలనీలో గణేష్ పెండల్ కమిటీ సభ్యులు నెలకొల్పిన గణేష్ పెండల్ వద్ద ప్రత్యేక పూజలు చేసి భారీ అన్నదానంలో పాల్గొన్న చీపురుపల్లి ఎంపీపీ ప్రతినిధి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చీపురుపల్లి మండల అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జడ్పిటిసి ప్రతినిధి మరియు విజయనగరం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుడు ప్రథమ పూజ్యుడు. ప్రమథ గణాలకు అధిపతి. విఘ్నాలను పోగొట్టే విశిష్ట దైవం. ఆయన్ను ఆరాధించేవారికి కొండంత అండ. అందుకే దేశవ్యాప్తంగా వినాయక నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తారు అన్నారు. పేద ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఇంట్లో గణపయ్యను కొలువుదీర్చి శక్తిమేరకు వస్త్రం, పుష్పం, ఫలం సమర్పిస్తారు అన్నారు. అలాంటి గజముఖ మహా విద్యాగణపతిగా పూజలందుకుంటున్నాడు అన్నారు. అంతే కాదు ఆలయమండపం చుట్టూ వినాయ కుడిని సిద్దీబుద్ధీ సమేతంగా, సంతాన గణపతిగా, జ్ఞాన మూర్తిగా ఇలా వివిధ రూపాలలో భక్తులకు దర్శనాలు ఇస్తారన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు అన్నారు. అన్నదానంలో పాల్గొన్న మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాయ్స్ హైస్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, శివాలయం డైరక్టర్ ప్రభాత్ కుమార్, మీసాల సత్యనారాయణ మాస్టర్, మీసాల సాయి, గౌరీ, హరి, ఇప్పిలి కృష్ణ, సువ్వాడ శ్రీను, మల్లెంపూడి శ్రీను, సింహాచలం, లోకేష్, మురళి, శ్రీను, వినోద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీలో హిందీ దినోత్సవం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్‌లోని సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ లో శనివారం హిందీ దివస్‌ని నిర్వహించింది. కార్యక్రమం లో ముందుగా జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథి గా విచ్చేసిన ప్రొఫెసర్ దిలీప్ సింగ్ మాట్లాడుతూ హిందీ భాష రాజ్యభాష అని అందరికి దీనిలో ప్రావీణ్యం ఉండాలని, హిందీ భాష కు సంభందించిన సాహిత్యంపై తన అభిప్రాయాలను అనుభవాలను పంచుకున్నారు. హాజరైన వారందరికీ స్ఫూర్తిదాయకమైన ప్రసంగాన్ని అందించారు. హిందీ భాష అభివృద్ధి, ప్రచారంలో ప్రతి ఒక్కరూ పాత్ర పోషించవచ్చని భాష యొక్క భవిష్యత్తు అవకాశాలను పెంపొందించుకోవాలన్నారు. అనంతరం విశిష్ట అతిథి గా విచ్చేసిన గీతా వర్మ మాట్లాడుతూ హిందీ భాషపై తన అవగాహన, అనుభవాన్ని విద్యార్థులతో పంచు కున్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.వి.కట్టిమని అధ్యక్షోపన్యాసం చేస్తూ హిందీ భాష ప్రాముఖ్యతను, దాని గొప్పతనాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

17 నుండి 'స్వచ్ఛత హై సేవ'

విశాలాంధ్ర - తెర్లాం : ఎండిఓ ఎస్ రామకృష్ణ కింద స్థాయి సిబ్బందితో మాట్లాడుతూ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ ఒకటో తేదీ వరకు నిర్వహించాల్సినటు వంటి స్వచ్ఛత హై సేవ అనే కార్యక్రమం మీద పంచాయతీ కార్యదర్శులు ఈవో పి ఆర్ అండ్ ఆర్డీతో పాటుగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రోజువారీ చేయాల్సినటు వంటి మూడు రకాలైనటు వంటి ఈవెంట్స్ రూపంలో క్రియేట్ చేసి ప్రతిరోజు స్వచ్ఛత హై సేవా అనే పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సిందిగా కోరడమైనది దీంట్లో ముందుగా 17వ తేదీ నుండి స్వచ్ఛత హాయ్ సేవ ప్లెడ్జ్ కార్యక్రమంతో ప్రారంభించాలని అందులో చేయాల్సినటు వంటి ప్రతీ కార్యక్రమాన్ని విష్టీకరించడ మైనది దీంతో పాటుగా అక్టోబర్ రెండు నాటికి ఎస్ డబ్ల్యా పిసి షెడ్స్ అన్ని వర్కింగ్ కండిషన్ లోకి తీసుకు రావాలని సూచించడమైనది. ఎండిఓ విలేకరులతో తెలిపారు.

జాతీయ లోక్ ఆదాలత్‌లో 762 కేసులు పరిష్కారం

మండల నాయి సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎన్.అరుణశ్రీ

విశాలాంధ్ర - బొబ్బిలి : వివిధ కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులను సత్వర న్యాయానికి జాతీయ లోక్ ఆదాలత్‌లో రాజీమార్గం ద్వారా ఇరు వర్గాలు కేసులు పరిష్కారం చేసుకుంటే విలువైన సమయంతో పాటు డబ్బు ఆదా అవు తుందని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణ శ్రీ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన జాతీయ లోక్ ఆదాలత్‌కు విశేష స్పందన లభించింది. సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, ఎస్ అరుణశ్రీ, ఒక బెంచ్ ద్వారా, అదనప జూనియర్ సివిల్ జడ్జి ఎం రోహిణీ రావు మరో బెంచిగాను, న్యాయవాదులు వై షణ్ముఖరావు, ఎన్.ప్రేమలత, రెండు బెంచీలు ఏర్పాటు ద్వారా 762 కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కారం పరిష్కారం అయ్యాయి. సివిల్ కేసులో 35 లక్షల 60 వేల రూపాయలు, టైటిల్ మనీ కేసులో 35 లక్షల 50వేల రూపాయలు, పది ఎక్సైజ్ కేసులు ద్వారా 28 లక్షల 75 వేల 600 రూపాయలు, పిలుపు దావా ఒకటి, చెక్ బౌన్స్ బౌన్స్ ఐదు కేసులు ద్వారా 9 లక్షల 60 వేల రూపాయలు, మనోవర్తి కేసులు మూడు, గృహహింస రెండు కేసులు, ఐపీసీ సిసి కేసులు 143, ఎస్టిసి కేసులు 563 కేసులు, పి ఎల్‌సి బిఎస్ఎన్ఎల్ కేసులు 27 వేల 692, స్టాంప్ డ్యూటీ ద్వారా ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చారు. అధిక కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కారానికి కృషిచేసిన పోలీస్ శాఖ సిబ్బందికి, న్యాయవాదులకు మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ ఎన్ అరుణశ్రీ అభినందనలు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పి.మోహన్ మురళి కుమార్, మంతిని సింహాచలం, గంటి గోపాలకృష్ణశర్మ, అమరాపు రామకృష్ణ, చందాన సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం స్కూల్‌లో ఎంఈఓ విచారణ

విశాలాంధ్ర కథనంపై ఉన్నతాధికారులకు నివేదిక

విశాలాంధ్ర - జామి : అన్నంరాజుపేట పంచాయతీ పరిదిలోని సీతానగరం యుపి స్కూల్‌లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిర్వాహకులు సక్రమంగా భోజనం పెట్టడంలేదని, పాఠశాల ఉపాధ్యాయులు బిస్కెట్ ప్యాకెట్లు ఇస్తున్నారని మండల సర్వసభ్య సమావేశంలో వైస్ఎంపిపి, అన్నంరాజుపేట ఎంపిటిసి సభ్యురాలు ఎన్నింటి విజయలక్ష్మి చేసిన ఆరోపణలను ప్రధానంగా విశాలాంధ్ర శనివారం ప్రచురించింది. ఈ కథనంపై మండల విద్యాశాఖ స్పందించింది. శనివారం పాఠశాలకు శెలవు అయినప్పటికీ ఉపాధ్యాయులను, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను స్కూల్‌కు రప్పించి ఎంఇవో-2 కె.గంగరాజు ప్రత్యేక విచారణ చేసారు. వారినుంచి నివేదికను తీసుకున్నారు. పాఠశాలలో మధ్యాహ్న నిర్వాహకులమధ్య చిన్నపాటి విభేదాలు ఉన్నప్పటికీ తాము ఇటీవల పరిశీలన చేయగా బాగానే ఉండడం జరిగిందని, అయితే వైస్ ఎంపిపి ఫిర్యాదు చేయడంతో మరోసారి విచారణ చేసామని ఎంఇవో తెలిపారు. ఈ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు.

అసౌకర్యాలతో మోదుగువలస

సీసీ రోడ్డు లేని ఎస్సీ వీధులు, వర్షం పడితే నరకమే

పట్టించుకోని అధికారులు, నాయకులు

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో చీకటి పేట గ్రామ పంచాయితీ మధుర గ్రామం శివారు గ్రామం మోదుగ వలస గ్రామం వెనుకబడిన గ్రామం. కనీసం సిమెంట్ రోడ్డు లేని ఎస్సీ వీధులు. ఏ వీధి కాలవలు చూసినా చెత్తా చెదారంతో నిండిపోయి ఉన్నాయి. అయితే ఈ గ్రామంలో ఓల్టేజ్ విద్యుత్ సమస్య ఉందని, అలాగే గ్రామంలో ఎస్సీ వీధుల్లో 30 ఇల్లు ఉంటాయి గత 20 రోజుల క్రితం జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడ్డామని గ్రామానికి చెందిన టొంపల. లక్ష్మి,గుంప. సన్యాసమ్మ, బొడ్డు రేగయ్య, బొడ్డు బారికి. లక్షణ, అంటున్నారు. గతంలో ఎస్సీ కాలనీ అభివృద్ధికి 38 లక్షలు మంజూరయ్యాయని అవి పనులు చేయక తిరిగి వెళ్లిపోయాయని ఎస్.సిలను చిన్న చూపు చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసలు మా గ్రామం ను అధికారులు వచ్చి చూస్తే వారికే తెలుస్తుంది. ఇప్పుడున్న కాలంలో అభివృద్ధి లేకుండా ఉండడం ఆశ్చర్యమే. ఆ గ్రామంలో ఎస్సీలకు చెందిన నలుగురు విద్యార్థులే ఎంపీపీ స్కూల్ కు వెళ్తుంటారు. మిగిలిన పిల్లలు అందరూ రాజాం లక్ష్యం ప్రైవేట్ స్కూల్ కు, కొంతమంది బ్రిలియంట్ స్కూల్‌కు వెళ్లి చదువు తుంటారు. ప్రతిరోజు ఆ గ్రామానికి ప్రైవేట్ బస్సులు వచ్చి విద్యార్థులను తీసుకువెళ్తుంటాయని వారు తెలిపారు. ఇకనైనా ఈ గ్రామంపై అధికారులు, నాయకులు దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

శ్మశాన వాటికకు రంగులు దిద్దిన టీడీపీ నేత

విశాలాంధ్ర - వేపాడ : ఆయన సంకల్పం అందరికీ ఆదర్శనీయం. మంచిలోను చెడు చూడడం, ఇష్టం ఉంటే చెడులోను మంచి చూసే నేటి సమాజంలో వాటిని తృణప్రాయంగా భావించి మంచి పని చేసేందుకు ముందడుగు వేసిన టీడీపీ నేత కోన సత్యం తాజాగా గ్రామంలో అందరికీ ఉపయోగపడే స్మశానవాటికకు ఆకర్షణీయమైన రంగులు వేయించి సెబాస్ అనిపించు కున్నాడు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని దబ్బిరాజుపేటలో స్మశాన వాటిక విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం అందరికీ స్ఫూర్తిదాయకమే. గత ఐదేళ్లలో మూడు సార్లు స్మశాన వాటికలో క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టిన వ్యక్తి టీడీపీ నేత కోన సత్యం. ఇటీవలే సొంత డబ్బులతో క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టిన ఆయన తాజాగా స్మశాన వాటికలోని ప్రహరీ గోడకు,అంత్యక్రియలు నిర్వహించే షెడ్డుకు, మనిషి చివర మజిలీలో మృతుడు వెనుక స్మశానానికి వచ్చే బందువులు కొద్దిసేపు విశ్రాంతి తీసుకునే షెడ్డుకు సొంత ఖర్చులతో ఆకర్షణీయంగా రంగులు వేయించి మరో ముందడుగు వేసిన ఘనత ఆయనకే దక్కిందని చెప్పాలి. నిజానికి కోన సత్యం ధనవంతుడు కాకపోయినప్పటికీ సుమారు 8 వేల రూపాయలకు పైగా ఖర్చు పెట్టి రంగులు వేయించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీతంలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజినీరింగ్ కళాశాలో భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని, 57వ ఇంజనీర్స్ డే వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్మృతిని గౌరవించి, సుస్థిర ప్రపంచానికి ఇంజనీరింగ్ పరిష్కారాలు" అనే థీమ్‌పై దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్ శాఖ విశ్రాంత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చీకటి దివాకర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనే సుస్థిర పరిష్కారాలు సృష్టించడంలో ఇంజనీర్ల పాత్రను, ప్రాముఖ్యతను, పర్యావరణ సమస్యలను పరిష్కరించడంలో ఆవిష్కరణాత్మక ఇంజనీరింగ్ విధానాల ప్రాముఖ్యతను ఆయన విద్యార్థుల దృష్టికి తీసుకొచ్చారు.సీతం సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ జి.రవి కిషోర్ కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రస్తుతం ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇంజనీర్ల పాత్రపై విషయపరమైన వ్యాఖ్యలు చేశారు. యువ ఇంజ నీర్లు మార్పులకు అనుకూలంగా పురోగమన దృష్టితో ఉండాల్సిన అవసరాన్ని ఆయన విద్యార్థులకు వివరించారు. సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి నేటి ఇంజనీరింగ్ సవాళ్లు అవకాశాలను స్వీకరించడానికి, సృజనాత్మకంగా ఆలోచించి, సమాజానికి తోడ్పడటానికి తమ జ్ఞానాన్ని ఉపయోగించాలని కోరారు. సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావుఇంజనీర్స్ డే ప్రాముఖ్యతను సమాజానికి సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలకు సంబంధించిన విషయాలను గూర్చి విద్యార్థులకు వివరించారు. ఉత్తమ ప్రాజెక్టుకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు ముఖ్య అతిధి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబీకులకు మాజీ ఎమ్మెల్యే శంబంగి పరామర్శ

విశాలాంధ్ర - బాడంగి : బాడంగి గ్రామానికి చెందిన కంది లక్ష్మణ ఇటీవల కొన్ని రోజుల క్రితం విశాఖపట్నంలో మరణించారు. ఈ విషయం తెలుసు కున్న బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మణ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యు లతో మాట్లాడి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని హామి ఇచ్చారు.ఆయన వెంట జడ్పీటీసీ పెద్దింటి రామారావు,వైసీపీ నాయకులు సంఘయ్య, శ్రీను తదితరులు హాజరయ్యారు.

మధుర స్మృతులను మిగిల్చేలా విజయనగర ఉత్సవాలు

- రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు - ఉత్సవాలు, అమ్మవారి పండుగ నిర్వహణపై సమీక్ష

విశాలాంధ్ర - విజయనగరం : హాజరైన ప్రతీఒక్కరికీ మధుర స్మృతులను మిగిల్చేవిధంగా విజయనగరం ఉత్సవాలను, శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరాన్ని నిర్వహించాలని, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికార యంత్రాంగాన్ని కోరారు. ఈ ఉత్సవాలకు సుమారు ఐదారు లక్షల మందికి పైగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని, వారికి ఎటువంటి ఇబ్బందీ కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అక్టోబరు 13, 14 తేదీల్లో విజయనగరం ఉత్సవాలు, 14,15 తేదీల్లో శ్రీపైడితల్లి అమ్మవారి పండుగ నిర్వహణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం మొట్టమొదటి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పలువురి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ, విజయనగర ఉత్సవాలు, అమ్మవారి పండుగ నిర్వహణను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా సంబంధం ఉన్న ప్రతీఒక్కరూ అమ్మవారి పండుగకు హాజరవుతారని, వారికి చక్కని ఆతిథ్యాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని సూచించారు. సుమారు ఐదారు లక్షలమంది పండుగకు, ఉత్సవాలకు హాజరయ్యే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. దీనికోసం ప్రభుత్వ శాఖలన్నీ చక్కని సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సుమారు రూ.2కోట్ల అంచనా వ్యయంతో పండుగను, ఉత్సవాన్ని నిర్వహించేందుకు ప్రణాళికను రూపొందిస్తున్నట్లు చెప్పారు. దేవాదాయ, పర్యాటక శాఖలతోపాటు ఈ ఏడాది సెర్ప్, చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల శాఖను కూడా ఈ ఏడాది భాగస్వాములను చేయడానికి నిర్ణయించామని తెలిపారు. అన్ని రకాల సంప్రదాయాలను పాటిస్తూనే, అమ్మవారి పండుగ నిర్వహించాలని, భక్తులు ఎక్కడా ఇబ్బంది పడకుండా చూడాలని మంత్రి కొండపల్లి ఆదేశించారు. ముందుగా జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ ఉత్సవాలు, పండుగ నిర్వహణకు, వివిధ శాఖల ద్వారా చేయనున్న ఏర్పాట్లను వివరించారు. శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని చెప్పారు. పండగకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఆలయం వద్ద ఏర్పాట్లను పైడిమాంబ దేవస్థానం చూడాలని, త్రాగునీరు, విద్యుత్ దీపాల అలంకరణ, పారిశుధ్యం పనులను మున్సిపాల్టీ నిర్వహించాలని ఆదేశించారు. మూడ రోజులముందే పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. రహదారులను సిద్ధం చేయడం, బారికేడింగ్ బాధ్యతలను ఆర్అండ్ బికి అప్పగించారు. ఉత్సవాలకు ప్రచార బాధ్యతను సమాచార పౌర సంబంధాల శాఖకు, సిరిమాను తరలించడం, రూపొందించే బాధ్యతలను అటవీశాఖకు, రవాణా ఏర్పాట్లను ఎపిఎస్ఆర్టిసి, ప్రాంతీయ ఉప రవాణాకమిషనర్‌కు అప్పగించారు. ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాట్లను పోలీసు శాఖ నిర్వహించాలన్నారు. పండుగ సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఎక్కువ సమయంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని అగ్నిమాపక శాఖను ఆదేశించారు. పట్టణంలో ఎక్కడా ఆహారం కల్తీ కాకుండా, నాణ్యమైన ఆహారాన్ని విక్రయించే విధంగా హొటళ్లను ముందుగానే తనిఖీ చేయాలని ఆహార నియంత్రణ శాఖకు సూచించారు. తెప్పోత్సవాన్ని సజావుగా నిర్వహించే బాధ్యతను మత్స్యశాఖకు అప్పగించినట్లు తెలిపారు. ఈ ఏడాది రెండు రోజులపాటు 11 వేదికల్లో విజయనగరం ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా హెలీకాప్టర్ రైడ్‌తోపాటు, మరికొన్ని ఇతర హంగులను ఏర్పాటు చేయడానికి యోచిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, అమ్మవారి ఉత్సవాలకు ఉత్తరాంధ్ర నుంచే కాకుండా, ఒడిషా, ఛత్తీస్‌ఘడ్ తదితర రాష్ట్రాలనుంచి కూడా లక్షలాదిమంది భక్తులు హాజరవుతారని అన్నారు. అందుకు తగ్గట్టుగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కోరారు. సిరిమానోత్సవం త్వరగా ప్రారంభమయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డిఆర్ఓ ఎస్‌డి అనిత, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, పైడితల్లి అమ్మవారి ఆలయ ఈఓ డివివి ప్రసాదరావు, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంత గైరమ్మ పేటలో పంట నమోదు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : శృంగవరపుకోట మండలం సంత గైరమ్మ పేట గ్రామంలో ఈ -పంట నమోదు మరియు రైతుల ఈకేవైయస్ పరిశీలించి త్వరగా పూర్తి చేయవలసిందిగా సంత గైరమ్మ పేట మరియు వినాయక పల్లి గ్రామాలలో రైతులకు ఈ కే వైయస్ నమోదు ప్రాముఖ్యతను వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంతా గైరమ్మపేట రైతులు మరియు వినాయక పల్లి రైతులు అలాగే శృంగవరపుకోట మండలం వ్యవసాయ శాఖ అధికారి కె రవీంద్ర మరియు విఏఏ రవి పకృతి వ్యవసాయ సిబ్బంది డి కృష్ణ మరియు తదితరులు హాజరవడం జరిగింది.

కన్నుల పండువగా శ్రీనివాస కళ్యాణం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువైన అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీనివాస కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది .శనివారం ఉదయం శ్రీనివాసుని వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా పూజలు నిర్వహించారు.ఈ ఉత్సవంలోదేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీగణపతి హోమం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : శ్రీ రామనారాయణం పుణ్యక్షేత్రం లో వినాయక చతుర్థి నవరాత్రుల సందర్భంగా ఈ రోజు 8వ రోజు శ్రీ విజయ గణపతి స్వామివారికి ప్రాతఃకాల విశేష పూజలు మరియు శ్రీ లక్ష్మీగణపతి హెూమం పూజలు నిర్వహించారు.దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీ హర్ష , తేజ ల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ శ్రీ లక్ష్మీగణపతి హెూమం చేశారు .ఈ ఉత్సవంలో ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాసు ,నీరజవల్లి దంపతులు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు 1000 కేజీల బియ్యం సాయం

ఎస్.కోట ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఇటీవల విజయవాడ లో సంభవించిన వరదల వలన ఎంతో కోల్పోయిన బాధితులకు ఎస్.కోట డిపో మేనేజర్ కె.రమేష్ ప్రేరణతో డిపో సిబ్బంది యావత్తు మరియు కొంత మంది స్థానికుల వితరణ తో తమ సాయంగా శుక్రవారం రాత్రి ఎస్.కోట నుండి బస్సులో ఒక టన్ను అనగా 1000 కేజీల బియ్యంను విజయవాడ వరద బాధితులకు చేరవేయడం జరిగినది. శనివారం ఉదయం విజయవాడ జిల్లా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ దానం మరియు ట్రాఫిక్ మేనేజర్ల సహకారంతో విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ఉన్న అజిత్ సింగ్ నగర్ నివాసులైన పొరుగు సేవల సిబ్బందికి 25 కేజీల బ్యాగులను పంపిణీ చేయడం జరిగినది. ఈ బృహత్కార్యానికి డిపో యూనియన్ కార్యదర్శులు కోటేశ్వరరావు, రాజయ్య మరియు సెక్యూరిటీ, ఆఫీస్, గ్యారేజ్, ట్రాఫిక్, ఆన్ కాల్ డ్రైవర్లు మరియు స్థానికులు తమ వంతు సహకరించిన అందరికి డిపో మేనేజర్ కె. రమేష్ కృతజ్ఞతలు తెలియచేసారు.

శ్రీ గణనాధుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - చీపురుపల్లి : శనివారం వినాయక నవరాత్రి ఉత్సవాలులో భాగంగా చీపురుపల్లి పట్టణం ఆకులపేట, సెగిడివీధి, రామాంజనేయ కాలనీ, విజయా కోలనీలో గణేష్ పెండల్ కమిటీ సభ్యులు నెలకొల్పిన గణేష్ పెండల్ వద్ద ప్రత్యేక పూజలు చేసి భారీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లో చీపురుపల్లి ఎంపీపీ ప్రతినిధి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చీపురుపల్లి మండల అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జడ్పిటిసి ప్రతినిధి, విజయనగరం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస నాయుడు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుడు ప్రథమ పూజ్యుడు. ప్రమథ గణాలకు అధిపతి. విఘ్నాలను పోగొట్టే విశిష్ట దైవం. ఆయన్ను ఆరాధించేవారికి కొండంత అండ. అందుకే దేశవ్యాప్తంగా వినాయక నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తారు. పేద ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఇంట్లో గణపయ్యను కొలువుదీర్చి శక్తిమేరకు పత్రం, పుష్పం, ఫలం సమర్పిస్తారు. అలాంటి గజముఖ మహావిద్యాగణపతిగా పూజలందుకుంటున్నాడు. అంతేకాదు ఆలయమండపం చుట్టూ వినాయకుడిని సిద్ధిబుద్ధి సమేతంగా, సంతాన గణపతిగా, జ్ఞానమూర్తిగా... ఇలా వివిధ రూపాలలో భక్తులకు దర్శనాలు ఇస్తారన్నారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు అన్నారు. అన్నదానంలో పాల్గొన్న మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి మరియు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ చీపురుపల్లి మండల అధ్యక్షులు, జడ్పిటిసి ప్రతినిధి మరియు విజయనగరం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, బాయ్స్ హైస్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, శివాలయం డైరక్టర్ ప్రభాత్ కుమార్, మీసాల సత్యనారాయణ మాస్టర్, మీసాల సాయి, గౌరీ, హరి, ఇప్పిలి కృష్ణ, సువ్వాడ శ్రీను, మల్లెంపూడి శ్రీను, సింహాచలం, లోకేష్, మురళి, శ్రీను, వినోద్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తారాం ఏచూరి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ శనివారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) విజయనగరం అర్బన్ ప్రాజెక్ట్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, విజయనగరం కార్పొరేషన్ కమిటీ, విజయనగరం అర్బన్ ఆశ వర్కర్స్ యూనియన్, ప్రభుత్వ పాఠశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎల్బీజీ భవన్ సిఐటియు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమం ఉద్దేశించి సీఐటీయూ పట్టణ అధ్యక్షులు ఏ జగన్మోహన్రావు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి పైడ్రాజు మాట్లాడుతూ సీతారాం ఏచూరి ఇకలేరు అనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని, ఆయన మృతి కార్మిక వర్గానికి, దేశ ప్రజానికానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆశయ బాట లో పయనిస్తామని తెలిపారు. వైయస్సార్ కాలనీలో మున్సిపల్ యూనియన్ కార్యదర్శి భాస్కరరావు, లంకా పట్నంలో ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మహాలక్ష్మి, జొన్న గుడ్డి లో స్కూల్ అయాలా సంఘం కార్యదర్శి నందిని, గాజులు రేగ లో మున్సిపల్ యూనియన్. నాయకులు సూరి అధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆశా, అంగన్వాడి, మున్సిపల్, స్కూల్ స్వీపర్స్ పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయివాలీబాల్ పోటీల్లో వంగర మండల టీం ప్రథమ స్థానం

విశాలాంధ్ర - వంగర : యుటిఎఫ్ స్వర్ణోత్సవాల (50) సంవత్సరంలు పూర్తి చేసుకున్న) సందర్భంగా రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు రాజాం నియోజకవర్గ స్థాయిలో శనివారం నాడు జరిగిన వాలీ బాల్ పోటీల్లో వంగర వాలీ బాల్ టీం ప్రథమ స్థానంలో నిలిచింది.ఈ పోటీల్లో నియోజకవర్గంలో గల నాలుగు మండలాల నుండి 6 టీమ్‌లు పాల్గొనగా, ఇందులో వంగర మండల వాలీబాల్ టీం ప్రథమ స్తానంలో నిలిచింది. వంగర మండల ఉపాధ్యాయులు తెంటు రవి, సిరిపురం రాంబాబు, బొత్స పట్టాభినాయుడు,పెంకి గౌరీశంకర్ రావు,బొక్కేల చంద్రమౌళి, సూర జయకృష్ణ, ఎస్ దొరబాబు, దబ్బాడ రాంబాబు ల టీం విజయం సాధించింది.ఈ విజయం పట్ల మండల విద్యాశాఖాధికారి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని ముద్దాడ రమణమ్మ, వంగర టీం ని అభినందిస్తూ క్రీడలు క్రమశిక్షణ నేర్పుతాయని విద్యాబోధన లో భాగంగా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.యుటీఫ్ మండల అధ్యక్షులు యం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పెంకి గౌరీశంకర్ రావు, కోశాధికారి బి.శ్రీనివాస రావు, యుటీఫ్ కమిటీ సభ్యులు విజయం సాధించిన వాలీ బాల్ టీంకు అభినందనలు తెలియజేశారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి

విశాలాంధ్ర - వంగర : 14 సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటా పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. శనివారం నాడు మండల కేంద్రం వంగరలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. విజయనగరం జిల్లా సిపిఎం కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి శంకరరావు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి అగ్రకులంలో పుట్టి పేద ప్రజల కోసం పని చేసిన గొప్ప దార్శినికుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కమ్యూనిస్టు నాయకుడు,టీడీపీ రాజాం నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులుమజ్జిగణపతి మాట్లాడుతూ 1974లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) లో సభ్యుడిగా ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందన్నారు.ఆ మరుసటి ఏడాదే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సభ్యునిగా చేరారని,అత్యవసర పరిస్థితికి కొంతకాలం ముందు ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారనివివారించారు. దేశంలో అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తర్వాత జేఎన్‌యూ విద్యార్థి నాయకునిగా సీతారాం ఏచూరి మూడుసార్లు ఎన్నికై నట్లు వెల్లడించారు.1978లో అఖిల భారత ఎస్ఎఫ్ఐ సంయుక్త కార్యదర్శిగా, ఆ తర్వాత అధ్యక్షునిగా ఎన్నికయ్యారన్నారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి, సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1985లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో, 1988లో కేంద్ర కార్యవర్గంలో, 1999లో పొలిట్ బ్యూరోలో ఏచూరికి చోటు దక్కిందన్నారు. 2005లో బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యార ని పెర్కొన్నారు. పార్లమెంటు దృష్టికి ఎన్నో ముఖ్యమైన సమస్యలను తీసుకురావటంతోపాటు వాటిపై ప్రశ్నలు సంధించిన సభ్యునిగా రాజ్యసభలో ఏచూరి గుర్తింపు పొందినట్లు పేర్కొన్నారు.

మురుగు నీటి కాల్వల్లో క్లోరినేషన్ స్ప్రే

విశాలాంధ్ర - వంగర : మండల కేంద్రం వంగర గ్రామపంచాయతీ పరిధిలో మురుగు కాల్వ ల్లో దోమల బెడద నివారణ కు క్లోరిన్ స్ప్రేచేస్తున్నారు. ఈ మేరకు నిర్వాహకులు వెల్ల డించారు. గ్రామంలోని అన్ని వీధులలో కాల్వల్లో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమలు చేర,రాకుండా ఉండేందుకు క్లోరిన్ స్ప్రే చేయించారు. ప్రస్తుతంవర్షాలు తదితరవాటివల్ల ప్రజలు ఇబ్బం దులకు గురికాకుండా ఉండేందుకు, జ్వరాలు రావటం, దోమలు కుట్టడం వల్లనే వస్తున్నాయని, కాల్వల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని వైద్యాధి కారుల సూచనలు తో కాల్వల్లో క్లోరినేష న్ స్ప్రే కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్, ఎంపీటీసీ ప్రతినిది పారి నాయుడు తెలిపారు. అంతే కాకుండా ఇళ్ళల్లో ప్రతీ ఒక్కరూ దోమ తెరలు వంటి వాటిని వాడి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ వ్యాసరచన పోటీలకు వంగర హై స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - వంగర : రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ మీడియంలో వ్యాసరచన పోటీలకు వంగర విద్యార్థులు ఎంపికయ్యారు. వంగర జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు శిర్లి యశస్వి, శివ్వాపు దీప్తి, బెవర సిద్దు, టి.లావణ్య, ఎంపి కైనట్లు హెచ్ఎం ముద్దాదరవణమ్మ, ఇంగ్లీష్ టీచర్ జయ కృష్ణ వెల్లడించారు. (శుక్రవారం ఈనెల 13 న) వారధి ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన వ్యాసరచన పోటీలలోఈ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా డిబేట్ కాంపిటీషన్స్‌లో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం నుతుంబల లావణ్య సాధించింది. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముద్దాడ రమణమ్మ, వంగర మండల విద్యా శాఖాధికారులు ఒన్, టు ప్రవీన్ కుమర్, దుర్గారావు వంగర మండల యం పీపీసురేష్ ముఖర్జీ పాఠశాల స్థలదాత బి. వాసుదెవరావు నాయుడు, హై స్కూల్ ఉపాధ్యా యులు, గ్రామ సర్పంచ్ కె.భారతి అభినందనలు తెలియ జేశారు. ఈ పోటీలకు గైడ్ టీచర్ గా ఈ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యా యులు యస్. జయకృష్ణ వ్యవహరించి విద్యా ర్థులకు మంచి తర్ఫీదును ఇచ్చారు . రాష్ట్ర స్థాయి పోటీలకు కూడా తర్ఫీదు ను ఇచ్చి విద్యార్థులను తయారు చేస్తున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా ప్రథమ స్థానం సాధించాలని పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికరులు కోరుతున్నారు.

మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూమ్‌లో వెండి ఆభరణాల ప్రదర్శన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంలో వెండి ఆభరణాల ప్రదర్శన ఈ ప్రదర్శన భాగంగా, వెండి అభరణాలు, వెండి వస్తువులను ప్రదర్శిస్తుంది.ఈ ప్రదర్శనను మలబార్ గోల్డ్ డైమండ్స్ మేనేజ్మెంట్ టీం మెంబర్స్ కస్టమర్ల సమక్షంలో ప్రారంభించారు. దీనిలో భాగంగా వెండి సామాగ్రి , వట్టీల పై 25% వరకు తగ్గింపు. వెండి ఆభరణాల ఎం ఆర్ పి విలువ పై 10% వరకు తగ్గింపు పొందగలరు. ఈ ప్రదర్శన కేవలం మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంలో 14 సెప్టెంబర్ నుండి 22 సెప్టెంబర్, వరుకు నిర్వహిస్తున్నట్లు. స్టోర్ హెడ్ రెహమాన్, షోరూం మేనేజర్ సురేష్ కుమార్ తెలిపారు. మలబార్ గోల్డ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుందన్నారు. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టీ, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, వజ్రాల మార్పిడి పై 100% విలువ, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యుఐడి బంగారం. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ , జిఐఎ ధృవీకరించిన వజ్రాభ రణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దా నాలను అందించడం జరుగుతుందన్నారు. మలబార్ గోల్డ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ కి సంభందించిన మూల్యమైన సంస్థ, ఈ సంస్థ తమ వార్షిక ఆదాయంలో నుంచి గణనీయమైన వాటాని సామజిక సంస్థాగత భాద్యత రూపంలో ఆరోగ్యం, ఉచిత విద్య, నిరుపేదలకు గృహ నిర్మాణం, మహిళా సాధికారత ఇంకా పర్యావరణ రక్షణ విభాగాలలో తమవంతు సాయం ఇస్తున్నామని మలబార్ గోల్డ్ డైమండ్స్ ఆభరణాల విక్రయ వ్యాపారంలో ఒక ప్రత్యేకత ఏర్పరుచుకుంటూ ఇండియా, సింగపూర్, జీ.సి.సి మొదలగు దేశాలలో 355కి పైగా షోరూంలతో విస్తరించుకొని ముందుకు సాగుతుందని సంస్థ స్టోర్ హెడ్ జుమ్మెరాత్ రహమాన్ మేనేజర్ సురేష్ కుమార్ వివరించారు.

ఘనంగా సిద్ధి వినాయక మహోత్సవాలు

విశాలాంధ్ర - విజయనగరం రూరల్ : మహారాజ ప్రభుత్వసంగీత, నృత్య కళాశాల లో 105వ శ్రీ సిద్ధి వినాయక మహెూ త్సవాలు వైభవంగా జరుగు తున్నాయి. 8వరోజు కార్యక్రమంలో భాగంగా ఆకాశవాణి విశ్రాంత కళాకారులు ద్వారం సత్యనారాయణ (హైదరాబాద్) వయొలిన్ సోలో కచేరి ఆహుతులను అలరించింది. దీక్షితార్ క్రుతి వాతాపి గణపతింభజేతో ప్రారంభించి త్యాగరాజు కృతులు వాయులీనంపై విన్యాసాలు చేస్తూ సభరక్తి కట్టించారు.ఎం.నీలాద్రిరావు వయొలిన్, ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం కళాకారుడు పెరవలి జయభాస్కర్ మ్రుదంగం,ఎం.సూర్యప్రసాదరావు ఘటంతో సహకరించారు. కళాకారులను కళాశాల ప్రిన్సిపాల్ కెవిఎల్ఎన్ శాస్త్రి, అధ్యాపకులు సత్కరించారు. అంతకుముందు కళాశాల విద్యార్థులు ఎస్ వి ఎస్.సంపత్ గాత్రం కచేరి జరిగింది. కె.శ్రీరాం వయోలిన్, వి.గణేష్ మ్రుదంగం.జి.వెంకటరావు ఘటంతో సహకరించారు.

కాంగ్రెస్ పార్టీకి బొబ్బిలి శీను రాజీనామా

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయనగరం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన బొబ్బిలి శీను ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత నిర్ణయాల వల్ల తాను రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తన రాజీనామా లేఖను ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి రాష్ట్ర అధ్యక్షురాలుషర్మిల రెడ్డి కి పంపించడం జరిగిందని తెలిపారు. తదుపరి రాజకీయ ప్రస్థానం తన యొక్క అనుచరులు, బంధుమిత్రులతో చర్చించి, నిర్ణయం తెలియజేస్తానన్నారు.

పామాయిల్ తోటలో విద్యుత్ షాక్‌తో కూలి మృతి

విశాలాంధ్ర - పొందూరు : మండలం గారపేట సమీపంలో శనివారం జరిగిన ప్రమాదంలో దల్లిపేట గ్రామానికి చెందిన భోగ రాము (42) మృతి చెందాడు. కొన్ని సంవత్సరాలుగా తోటలో కూలీగా పని చేస్తున్న రాము విధులలో భాగంగా కొమ్మలు కొస్తుండగా విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. ఇతనికి భార్య రాధ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పొందూరు ఎస్ఐ వి. సత్యనారాయణ పంచనామా నిర్వహించి పోస్ట్ మార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. యాజమాన్యం నిర్లక్ష్యమే రాము మృతికి కారణమనే ఆరోపణలు ఉన్నాయి. ఇనపకత్తితో కొమ్మలు కోసేలా చేయడమే ప్రమాదానికి కారణమని కుటుంబసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

51 రకాల వంటకాలతో నైవేద్యం

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలో స్థానిక ఎన్టీఆర్ కాలనీ 4వ లైన్ లో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా శనివారం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గణపతికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. సాయంత్రం 51 రకాల పిండి వంటకాలతో ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించారు. అనంతరం రాత్రి ఓంకారం, శివలింగాకారంలో ఏర్పాటు చేసిన దీపాలంకరణ అందరినీ ఆకట్టుకుంది. వివిధ కార్యక్రమాలతో వీధిలో చిన్నారులు, పెద్దలు కలిసి నాట్యాలు చేస్తూ కళకళలాడింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వీధి మహిళలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హమ్మయ్యా.. ప్రభుత్వ భూమికి లే అవుట్ చెర వీడింది

అట్టాడలో 'విశాలాంధ్ర' సాధించిన విజయం

ప్రభుత్వ భూమి చుట్టూ వేసిన ప్రహరీ గోడ తొలగింపు

విశాలాంధ్ర - జామి : ఏళ్ళనాటి కల నెరవేరింది. అట్టాడ గ్రామస్థుల కోరిక నెరవేరింది. గ్రామ సర్పంచ్ చేసిన ఒంటరి పోరుకు విశాలాంధ్ర తోడవ్వడంతో అనుకున్న విదంగా విజయం సాదిండం జరిగింది. ఎవరూ చేయలేరని అనుకున్న సమయంలో సర్పంచ్ పోరుతోపాటు విశాలాంధ్ర వరుస కథనాలు అధికారులలలో చలనం తీసుకువచ్చాయి. దీంతో గత ఆరేళ్ళగా ప్రభుత్వ భూమి రియల్ కబ్జా చెరనుంచి విడుదలయింది.. వివరాల్లోకి వెళితే....

మండలంలోని అట్టాడ గ్రామంలో భీమునిపట్నం హౌసింగ్ సొసైటీ పేరుతో ఉన్న ఓరియల్ సంస్థ దాదాపు 30 ఎకరాలకు పైగా భారీ లేవుట్ వేసింది. సంస్థ కొనుగోలు చేసిన భూముల విషయం పక్కన బెడితే అదనంగా దాదాపు 5ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని లేఅవుట్‌లో కలుపుకుని ప్రహరీ నిర్మాణం చేసారు. దీనిపై గ్రామ సర్పంచ్ పోతల అమ్మన్న దొర సర్పంచ్‌గా ఎన్నికైనప్పటినుంచి ఈప్రభుత్వ భూమితోపాటు పంచాయతీకి రిజిస్ట్రేషన్ చేసిన పది శాతం భూమికోసం పెద్ద పోరాటమే చేసాడు. ఈ పోరాటంలో అతనికి అనేక బెదిరింపులు, వత్తిడిలు, నిందలు కూడా ఎదురయ్యాయి. అయితే సిపిఐ పార్టీ అనుభంద పత్రికగా ఉన్న విశాలాంధ్రను ఆయన తన పోరాటంలో తనకు తోడుగా ఉండాలని కోరాడు. న్యాయమైన ఆయన డిమాండ్‌ను నెరవేర్చేందుకు విశాలాంధ్ర పత్రిక అలుపెరగని పోరాటం చేసింది. రెండేళ్ళగా చేస్తున్న పోరాటం ఫలితంగా చివరకు విజయం సాదించడం జరిగింది. రెవెన్యూ ఆదేశాల మేరకు ఈనెల 21లోగా ప్రభుత్వ భూమికి సంభందించిన ప్రహరీగోడ తొలగించాలని రియల్ యజమానులకు ఉత్తర్వులు అందాయి. అయితే శనివారం ఆఘమేఘాలమీద జెసిబితో ప్రభుత్వ భూమి ఉన్న ప్రాంతాలలో ప్రహరీ గోడను తొలగించారు. ఇది చూసిన అట్టాడ వాసులు శభాష్ సర్పంచ్.. అనుకున్నది సాదించావు ..అంటూ గ్రామ సర్పంచ్ అమ్మన్న దొరను అభినందనలతో ముం చెత్తారు. సర్పంచ్ పోరాటంలో విశాలాంధ్ర తోడుగా ఉండడంతోపాటు ప్రభుత్వ ఆస్థులను రక్షించి తన బాధ్యతను నెర వేర్చిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేసారు. అయితే ప్రభుత్వ భూమిని పూర్తిగా స్వాధీనం చేసుకునేవరకు, మిగిలిన సమ స్యలను పరిష్కరించేవరకు సర్పంచ్‌కు విశాలాంధ్ర తోడుగా ఉంటుంది..